క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేపట్టేందుకు అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బోటనీ, డైరీ సైన్స్ సబ్జెక్టుల ఒక్కొక్క పోస్టుకు దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. జులై 5వ తేదీ ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూ పద్ధతిలో ఎంపిక చేయబడతారని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు 4వ తేదీ లోగా పూర్తి బయోడేటా అందించాలన్నారు.

మధిరలో బైక్ చోరీ

మధిర: మధిరలోని చెరుకుమల్లి వారి వీధిలో మిత్ర అపార్ట్‌మెంట్ సమీపాన ఇంట్లో పార్కింగ్ చేసిన బైక్ శుక్రవారం రాత్రి చోరీకి గురైంది. కల్యాణపు సాహితి పేరిట రిజిస్ట్రేషన్ అయిన వాహనాన్ని చోరీ చేయడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కాగా, పట్టణంలో పోలీస్ పెట్రోలింగ్ కొరవడడంతోనే ఇటీవల వరుసగా ద్విచక్ర వాహనాల చోరీలు జరుగుతున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

తల్లాడ: విద్యుత్ షాక్‌కు గురై పాడి గేదె మృతి చెందిన సంఘటన శనివారం తల్లాడ మండలం కేశ్వాపురంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కట్టా విజయలక్ష్మి, రోశయ్య దంపతులకు చెందిన పాడి గేదె ఉదయం మేతకు వెళ్లింది. గ్రామ శివారులో వాగు సమీపంలో త్రీఫేజ్ విద్యుత్ వైరు తెగిపడి పాడి గేదెకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. బాధిత రైతు ఘటనా స్థలానికి చేరుకొని విద్యుత్ అధికారులకు సమాచారం అందించగా విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. మృతి చెందిన గేదె విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని రైతు తెలిపాడు.

డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరితే దాడి

చింతకాని: అప్పుగా తీసుకున్న డబ్బు తిరిగి ఇవ్వాలని కోరిన మహిళపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని రామకృష్ణాపురానికి చెందిన ఆడెపు మంగమ్మ వద్ద సుద్దాల రాజేష్ మూడేళ్ల క్రితం రూ.30 వేల అప్పు తీసుకున్నాడు. ఆ డబ్బు తిరిగి ఇటీవల మంగమ్మ ఇవ్వమని అడగ్గా.. ఆమెతో గొడవ పెట్టుకోవడమే కాక కొట్టి చంపుతానని బెదిరించాడు. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు.

భద్రాచలానికి కాలినడకన భక్తులు

కల్లూరురూరల్: మండలంలోని పేరువంచ గ్రామం నుంచి 25 మంది శ్రీరామ భక్తులు శనివారం స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం.. కాలినడకన భద్రాచలానికి బయలుదేరారు. ఈ కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన కీసర మోహన్‌రెడ్డి, పరిమి భరత్, మధురెడ్డి ప్రారంభించారు. భద్రాచలానికి వెళ్లిన వారిలో గోపాలరావు, నరేష్, కిరణ్, సతీష్, రవి, ఉపేంద్ర ఉన్నారు.

ఆలయాల్లో అన్నదానం

మధిర: మధిర పట్టణంలోని బంజారా కాలనీ శ్రీ లక్ష్మి పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అన్నదానం చేశారు. నరవనేని అశోక్, బిక్కి వెంకటేశ్వరరావు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ కార్యదర్శి చీదిరాల సత్యనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో గంగవరపు వీరారెడ్డి, చేడే రామ కోటేశ్వరరావు, తాళ్లూరి కృష్ణ సూరి తదితరులు పాల్గొన్నారు.

వర్తక సంఘంలో..

స్థానిక వర్తక సంఘంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న గోవిందం నిర్వహించారు. దాతల సహకారంతో నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భారతి, దాచేపల్లి హర్షవర్ధన్, కపిలవాయి జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ జట్టు సభ్యులకు టీషర్టుల పంపిణీ

కారేపల్లి: కారేపల్లి క్రికెట్ జట్టు సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు మేదరి టోనీవీరప్రతాప్ తన తండ్రి మేదరి వెంకటేశ్వర్లు (ఎంవీఆర్) జ్ఞాపకార్థం న్యూజెర్సీ టీషర్టులను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కారేపలి క్రికెట్ జట్టు సభ్యులు ఆదెర్ల హరీష్, జాన్‌వెస్లీ, అమీర్, కాకాటి సాయి, దామర్ల నాగరాజు, పెద్దమ్మ వెంకటేష్, సాంబ, తరుణ్‌సాయి, తురక అనీల్, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు..

ఎర్రుపాలెం: మండలంలోని రాజులదేవరపాడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, వేమిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి స్కూల్ బ్యాగులు, స్కెచ్ పెన్నులు, పెన్సిళ్లు వితరణ చేశారు. వీటిని శనివారం పాఠశాల హెచ్‌ఎం దుద్దుకూరి లింగయ్య, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అంజలి చేతుల మీదుగా అందిచారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటశ్రీనివాసరావు, నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, విజయలక్ష్మి ఉన్నారు.

ఇంకెన్నాళ్లో..?



ఎర్రుపాలెంలో అసంపూర్తిగా నిలిచిన డెయిరీ భవనం



అద్దె భవనంలో నడుపుతున్న పాలశీతలీకరణ కేంద్రం

అసంపూర్తిగా.. డెయిరీ భవనం

- అద్దె భవనంలో నిర్వహిస్తున్న వైనం
- పట్టించుకోని అధికారులు
- అందుబాటులోకి తీసుకురావాలని సిబ్బంది విజ్ఞప్తి

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని పాల ఉత్పత్తుల శీతలీకరణ కోసం విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కన నిర్మాణం తలపెట్టిన డెయిరీ భవనం అసంపూర్తిగా దర్శనమిస్తుంది. ఈ భవన నిర్మాణం కోసం ప్రభుత్వం అర ఎకరం స్థలం కేటాయించి.. రూ.6లక్షల నిధులు మంజూరు చేసింది. ఈ భవన నిర్మాణానికి 2007,డిసెంబర్ 20న అప్పటి కేంద్రమంత్రి రేణుకా చౌదరి లాంఛనంగా శంకుస్థాపన చేశారు. నిధులు విడుదలైన మేరకు పీఆర్ అధికారులు.. ఓ కాంట్రాక్టర్‌తో నిర్మాణం చేయించారు. ఇప్పటికీ ఈ భవనం అసంపూర్తిగానే ఉంది.

ప్రారంభానికి నోచుకోని భవనం..

పాలకులు మారుతున్నప్పటికీ ఈ భవనం గతి ఏ మాత్రం మారడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. డెయిరీ ఉన్నతాధికారులు కూడా భవనం నిర్మాణం విషయంలో పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రారంభం కాకుండానే శిథిలావస్థకు చేరుకుంది. శంకుస్థాపన శిలాఫలకం అధికారుల, ప్రజాప్రతినిధుల పని తీరును వెక్కిరిస్తున్నాయి. ఖాళీగా ఉన్న ఈ భవనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది.

అద్దె భవనాల్లో కొనసాగుతున్న వైనం..

డెయిరీ భవనం పూర్తికాకపోవడంతో పాల శీతలీకరణ కేంద్రం నిర్వహణ మండలకేంద్రంలోని రింగ్ సెంటర్ సమీపంలో అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. ఈ భవనం వసతుల లేమితో ఉన్నప్పటికీ తప్పని పరిస్థితుల్లో రూ.4వేల అద్దె చెల్లించి మరీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. సంవత్సరాల తరబడిగా అద్దెను చెల్లిస్తున్న డెయిరీ ఉన్నతాధికారులు అసంపూర్తి భవనాన్ని పూర్తి చేయడానికి మాత్రం ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా భవనానికి నిధులు మంజూరు చేయాలని, పాల ఉత్పత్తిదారులకు చెల్లించాల్సిన బకాయిలు కూడా నాలుగేళ్లుగా డెయిరీ అధికారులు ఇవ్వడం లేదన్నారు.

నిధులు మంజూరు చేయాలి..



మండలకేంద్రంలోని విజయ డెయిరీ అసంపూర్తి భవన నిర్మాణానికి ప్రభుత్వం అవసరమైన మేరకు నిధులు మంజూరు చేయాల్సి ఉంది. ప్రారంభం కాకుండానే భవనం శిథిలమవుతుంది. పాల ఉత్పత్తిదారులకు ప్రభుత్వం మరింతగా ప్రోత్సాహం కల్పించాలి. బకాయి బోనస్‌లు విడుదల చేయాలి. ఇప్పటికైనా డెయిరీ ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– ముల్పూరి స్వప్న, మాజీ సర్పంచ్, జమలాపురం

ఉన్నతాధికారులకు నివేదించాం..



అరకొర వసతులతోనే అద్దె భవనంలోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నాం. వసతులు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. ఈ విషయమై ఉన్నతాధికారులకు నివేదించాం. 18 నెలల క్రితమే పీఆర్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు రూ.6లక్షల నిధులు కావాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు చేశారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో 500 లీటర్ల పాలు ప్రతిరోజూ వస్తున్నాయి.

– సామినేని ఉపేంద్ర, ఇన్‌చార్జ్ మేనేజర్, ఎర్రుపాలెం

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- రైతు భరోసాపై వైరాలో మహాజన సభ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా: రైతులందరి సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అర్హులైన రైతులందరికీ రైతు భరోసా, రుణమాఫీ అమలు చేసి తీరుతామని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. శనివారం వైరాలోని విశాల సహకార పరపతి సంఘంలో రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయ సేకరణ నిమిత్తం సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో రైతుల అభిప్రాయాలు సేకరించి వారి అభిప్రాయాలకు అనుగుణంగానే రైతు భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో గుట్టలకు, చెరువు శిఖం భూములకు రైతు భరోసా కల్పించడం వల్ల రూ.కోట్లు దుర్వినియోగం అయ్యాయన్నారు. అన్ని వర్గాల నిజమైన రైతులకు సరైన న్యాయం జరిగేలా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. త్వరలో పూర్తి కానున్న సీతారామ లింక్ కెనాల్ వల్ల వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాలలో లక్షలాది ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు. అనంతరం అధికారులు రైతుల వద్ద నుంచి సూచనలు, సలహాలు అభిప్రాయ సేకరణ చేశారు. కార్యక్రమంలో సొసైటీ పాలకమండలి సభ్యులు, పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటనర్సిరెడ్డి, వరంగల్ డీఆర్ఏఓ వాలియా నాయక్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మౌలానా, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు భరోసా అమలు చేయాలి

వెల్లడించిన అన్నదాతల అభిప్రాయాలు



మాట్లాడుతున్న సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ వాల్యానాయక్

కొణిజర్ల: ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలుపై రైతుల అభిప్రాయాలు సేకరించేందుకు శనివారం స్థానిక గోపవరం వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ వరంగల్‌కు చెందిన వాల్యానాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన మాదిరిగానే రైతు భరోసా అమలు చేయాలని, రేషన్ కార్డు ప్రతిపాదికన పెడితే కొత్తగా భూములు పంచుకున్న వారికి గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో రైతు భరోసాకు అనర్హులుగా అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ రిజిస్ట్రార్ వాల్యానాయక్ మాట్లాడుతూ.. రైతుల అభిప్రాయాలే ప్రామాణికంగా రైతు భరోసా అమలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆడిటర్లు మౌలానా, రవి, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి సత్యనారాయణ (రవి), వైస్ చైర్మన్ నెల్లూరి రమేష్, ఆత్మ చైర్మన్ శ్రీనివాసరావు, సొసైటీ సీఈఓ వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

ముదిగొండలో..

ముదిగొండ: ముదిగొండ విశాల సహకార సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ముదిగొండ రైతు వేదికలో రైతు భరోసా పథకంపై, రైతులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో వరంగల్‌జిల్లా డీసీఓ పట్యా నాయక్ హాజరై రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో ముదిగొండ ఎల్‌ఎస్‌సీఎస్ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి, ఉపాధ్యక్షుడు బట్టు పురుషోత్తం, ఏఓ రాధ, సీఈఓ వెంకటరత్నం, ఆరిటర్ దశరథ రాంరెడ్డి, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం



నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ చంద్రశేఖర్, ఏపీఎం హేమమాలిని

కల్లూరురూరల్: మండలంలోని 31 గ్రామ పంచాయతీలలోని నర్సరీలలో 3.10 లక్షల మొక్కలు పంపిణీకి సిద్ధం చేయడం జరిగిందని ఎంపీడీఓ చంద్రశేఖర్, ఈజీఎస్ ఏపీఎం హేమమాలిని తెలిపారు. శనివారం కొర్లగూడెం పంచాయతీలో ఏర్పాటు చేసిన నర్సరీలోని మొక్కలను వారు పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాలు రాగానే.. వనమహోత్సవంలో భాగంగా ఇంటింటికీ మొక్కలను అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా గ్రామాల్లోని రహదారులు, ప్రభుత్వ స్థలాల్లో కూడా మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. ఈ విషయంపై ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులను ఎంపిక చేశారన్నారు. ఒక్కొక్క పంచాయతీలో పదివేల మొక్కలను సిద్ధం చేశారని.. వీటిలో నీడనిచ్చే మొక్కలు, పూలు, పళ్ల మొక్కలు ఉన్నాయని తెలిపారు.

ఎంపీడీఓ పనితీరు అభినందనీయం



ఎంపీడీఓ రమేష్ దంపతులను సన్మానిస్తున్న ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ సన్యాసయ్య, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు

వేంసూరు: ఎంపీడీఓ గడ్డం రమేష్ పనితీరు అభినందనీయమని డీఆర్‌డీఓ, స్థానిక సంస్థల ఇన్‌చార్జ్ అడిషనల్ కలెక్టర్ సన్యాసయ్య అన్నారు. వేంసూరు ఎంపీడీఓగా పని చేసి ఉద్యోగ విరమణ పొందిన గడ్డం రమేష్‌ను వివిధ పార్టీల నాయకులు, ఎంపీటీసీలు, పంచా యతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సత్తుపల్లి, కల్లూరు, పెనుబల్లి, తల్లాడ ఎంపీడీఓలు నాగేశ్వరరావు, చంద్రశేఖర్, అన్నపూర్ణ, చంద్రమౌళి, ఎంపీపీ వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సుమలత, వైస్ ఎంపీపీ శ్రీలక్ష్మివెంకటకృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సత్యనారా యణరెడ్డి, శంకర్‌రెడ్డి, వెంకటకృష్ణరెడ్డి, సురేష్, రమేష్, ఎంపీఓ రంజిత్‌కుమార్, ఎంపీటీసీలు శ్రీని వాసరెడ్డి, రాఘవరెడ్డి, శ్రీలక్ష్మి, ఝాన్సీలక్ష్మి, నాయు డు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పని తీరుతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు



భాస్కరరావు దంపతులను సత్కరిస్తున్న డీఈఓ సోమశేఖరశర్మ, తదితరులు

వైరా: విధినిర్వహణ తీరుతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులకు మెరుగైన బోధన చేయడం ద్వారా వారి మనసుల్లో నిలిచిపోతారని డీఈఓ సోమశేఖరశర్మ తెలిపారు. వైరా బాలికోన్నత పాఠశాల సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు నాగబత్తిన భాస్కరరావు శనివారం ఉద్యోగ విరమణ చేయగా, హెచ్‌ఎం చెరుకు మల్లీశ్వరి అధ్యక్షతన నిర్వహించిన సన్మాన సభలో డీఈఓ మాట్లాడారు. ఎందరో విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చి గురుకులాల్లో సీట్లు సాధించేలా కృషి చేశారని తెలిపారు. మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్లు సూతకాని జైపాల్, ముళ్లపాటి సీతారాములు, ఎంఈఓ కె.వెంకటేశ్వర్లుతో పాటు నాగబత్తిన రవి, బాణాల వెంకటేశ్వర్లు, జీ.వీ.సూర్య ప్రకాశరావు, దొడ్డా వరప్రసాదరావు, వెలిశెట్టి నరసింహారావు, సుధాకర్, రాంబాబు, ఉపేందర్‌రావు, అనిత పాల్గొన్నారు.

మైనార్టీలపై దాడులను ఖండించండి



మాట్లాడుతున్న ఎన్‌సీసీ రాష్ట్ర అధ్యక్షుడు కరుణాకర్

సత్తుపల్లిటౌన్: దేశంలో క్రిష్టియన్ మైనార్టీలపై దాడులు ఎక్కువయ్యాయని ఈ దాడులను అందరు ఖండించాలని నేషనల్ క్రిష్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్ పేర్కొన్నారు. సత్తుపల్లిలోని ఎన్టీఆర్‌నగర్ క్రీస్తుసంఘం ప్రార్థనా మందిరంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో క్రిష్టియన్ మహిళను హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. క్రిష్టియన్లు ఐక్యంగా ఉండాలని కోరారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న ప్రసాద్, రోహేలమ్మలకు రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. సత్తుపల్లికి క్రిష్టియన్ భవనం మంజూరు చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవికిరణ్, సామేలు, శ్రీనివాస్, వరప్రసాద్, ఎస్.యాకోబు, విజయ్‌కుమార్, దేవ సహాయం, ఏసుపాదం, శ్రీనివాసరావు, యోబు, పాల్‌రాజ్ పాల్గొన్నారు.

మిస్ట్ కళాశాలలో ముగిసిన వర్క్‌షాపు



విద్యార్థినికి సర్టిఫికెట్ అందజేస్తున్న దృశ్యం

సత్తుపల్లిరూరల్: మండలంలోని కొత్తూరు మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో 27నుంచి జరిగిన వర్క్‌షాపు శనివారంతో ముగిసింది. ఈ వర్క్‌షాపులో ×కార్పొరేట్ ఎకోసిస్టమ్, లీడర్ సిప్ కాంపిటేనిస్స్×పై జరిగిన చర్చాగోష్టిలో ఉద్యోగం పొందడానికి కావాల్సిన నైపుణ్య స్కిల్స్ గురించి ×మైకాస్ స్కిల్ ల్యాబ్స్, హైద్రాబాద్ వారి లీడర్‌షిప్ కోచ్ అన్నదానం సుధాకర్ వివరించారు. దేశంలోనే ప్రముఖ ఐకో మెట్రిక్ ట్రైనర్‌గా గుర్తింపు పొందిన అన్నదానం సుధాకర్ ఈ కళాశాలకు రావడం సంతోషకరంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సాంబశివరావు, చైర్మన్ సత్యనారాయణ, టీఅండ్‌పీ సెల్ ఆఫీసర్ రాఘవరాజు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

అవకాశం కల్పించాలి

పెనుబల్లి: గృహజ్యోతి పథకంలో మార్పులు చేర్పులు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని మండాలపాడులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన లబ్ధిదారులకు గృహజ్యోతి వర్తించేలా చర్యలు తీసుకోవాన్నారు. కార్యక్రమంలో బాలకృష్ణ, ప్రసాద్, సుబ్బారావు, మురళీ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు మంత్రి తుమ్మల అభినందనలు

కల్లూరురూరల్: కల్లూరులోని తెలంగాణ గ్రామర్ స్కూల్‌లో పది చదివి ఖమ్మంలోని భవిష్యమెడికల్ అకాడమీలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన కల్లూరుకు చెందిన ఎస్‌కె సన, ఈదర దివ్యలను రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరావు శనివారం అభినందించారు. ఈ పరీక్షల్లో ఎస్‌కె సనా 438/440, ఈదర దివ్య 436/440, ఎస్.రాధాకృష్ణసాయి 436/440 మార్కులు సాధించారు. విద్యార్థినులను మంత్రితో పాటు తెలంగాణ గ్రామర్‌స్కూల్ వైస్‌చైర్మన్ పశుమర్తి చందర్‌రావు, భవిష్య మెడికల్ అకాడమీ చైర్మన్ బండి రామిరెడ్డి, డైరెక్టర్ శ్రీలత, ప్రిన్సిపాల్ సుమలత, సీనియర్ లెక్చరర్లు భాస్కర్‌రావు, నరేంద్రకుమార్, రవీంద్రారెడ్డి, సత్యనారాయణ తదితరులు అభినందించారు.

'దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం'

వైరారూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల మూలంగా దేశంలో నిరుద్యోగం, పేదరికం పెరిగిందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బొంతు రాంబాబు అన్నారు. మండలంలోని పాలడుగు గ్రామంలో శనివారం నిర్వహించిన సీపీఎం శిక్షణ తరగతులను షేక్.రెహమాన్ జెండా ఆవిష్కరించి ప్రారంభించగా.. బొంతు రాంబాబు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ శాఖలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీ ఉన్న భర్తీ చేయడం లేదన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల వలన రైతులు ఆర్థికంగా నష్టపోతున్నట్లు వెల్లడించారు. సీపీఎం రాజకీయ విద్యా బోధకులు బోడపట్ల రవీందర్, సుంకర సుధాకర్, వనమా చిన్న సత్యనారాయణ, తూము సుధాకర్, కిలారు శ్రీనివాసరావు, శీలం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కులపై అవగాహన సదస్సు

కల్లూరురూరల్: కల్లూరు ప్రభుత్వ హైస్కూల్‌లో హ్యూమన్‌రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ హక్కులు, వినియోగదారుల హక్కులు, బాల్య వివాహాలు, బాల కార్మికులు, ఆన్‌లైన్ మోసాలు, ఫోక్సో చట్టం గురించి.. తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ ఎనుముల రుక్మిణి, తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చిన్న యేసులు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో మానవహక్కుల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ, జిల్లా కన్వీనర్ వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయరావు, కోఆప్షన్ సభ్యులు కృష్ణవేణి, కల్లూరు మండల ప్రెసిడెంట్ శ్రావణి, ఎన్జీ ఆనందరావు, హెచ్‌ఎంలు, కళాశాల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు, హ్యూమన్‌రైట్స్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

కొణిజర్ల: వైఆర్‌జీ లింక్ వర్కర్స్ స్కీమ్ ఆధ్వర్యంలో మండలంలోని చిన్నగోపతి, పెద్దగోపతి గ్రామాల్లో హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధి చాప కింద నీరులా అన్ని గ్రామాల్లో ప్రబలుతుందని డీఆర్‌పీ శివయ్య తెలిపారు. హెచ్‌ఐవీ పాజిటివ్ అని తెలిసినా భయాందోళనలకు గురి కావద్దన్నారు. మందుల వల్ల జీవిత కాలాన్ని పెంచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, లింక్‌వర్కర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత పఠనంలో సత్తుపల్లి మహిళలకు బంగారు పతకాలు

సత్తుపల్లిటౌన్: మైసూర్ దత్తపీఠం ఆధ్వర్యాన ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన భగవద్గీత శ్లోకం పఠన పోటీల్లో సత్తుపల్లికి చెందిన 25 మంది మహిళలు ఇటీవల గోల్డ్‌మెడల్స్ సాధించారు. వీరిని స్థానిక గీతా జ్ఞాన మందిరంలో శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భగవద్గీత పారాయణం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో శారద, భార్గవి, నాగమణి, ప్రియ, లీలాజ్యోతి, సుధారాణి, సరోజ, శ్రీదేవి, కుమారి, లక్ష్మి, మోహిని పాల్గొన్నారు.

అద్దె చెల్లించండి

సత్తుపల్లిటౌన్: ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల విధుల కోసం వినియోగించిన కార్లకు అద్దె చెల్లించాలని వాహన యజమానులు, డ్రైవర్లు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. సెక్టార్ ఆఫీసర్లకు హోం ఓటింగ్ కోసం నియోజకవర్గంలో 50 కార్లను అద్దెకు తీసుకున్నారని, పదిరోజుల్లో అద్దె చెల్లిస్తామని చెప్పి నెలరోజులైె అద్దె చెల్లించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఉన్నత అధికారులు స్పందించాలన్నారు. మహేష్, శ్రీను, తిరుమలరావు, రహీం, వాసు, మాధవరావు, సోమశేఖర్, శివ, రాధాకృష్ణ పాల్గొన్నారు.

పరదాలు పంపిణీ చేయాలి

సత్తుపల్లి: వర్షాకాలం దృష్ట్యా ఇల్లులు కురుస్తున్న కుటుంబాలకు పరదాలు పంపిణీ చేయాలని కిష్టారం పంచాయతీలోని ఎస్సీ, బీసీ కాలనీ వాసులు తెలిపారు. శనివారం సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజుకు వినతిపత్రం అందించారు. స్పందించిన జీఎం.. ఇంటిపై పట్టాలు ఏర్పాటుకు హామీ ఇస్తున్నానని, ఇతర సమస్యల పట్ల కిష్టారం ఓసీ పీఓ వేద్రాది నర్సింహారావు, సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయితో మాట్లాడి తగిన న్యాయం చేస్తానన్నారు. కార్యక్రమంలో బీసీ, ఎస్సీ కాలనీ కమిటీ సభ్యులు తాళ్ల రమేష్, మేకల శ్రీను, కాకటి సీతారాములు, ఇనపనూరి కృష్ణ, పత్తిపాటి అశోక్, రాయల ముత్తయ్య, రాయల వెంకటేశ్వరరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.